క్లుప్తంగా

నేడు పేటలో ఎమ్మెల్యే పర్యటన

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీపీ జంగం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ప్రియాంక కాలనీలో పోచమ్మ ఆలయానికి శంకుస్థాపన అనంతరం నీలికుల సంఘం భవనం, పద్మశాలి సంఘ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీటీరోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న సత్యనారాయణరెడ్డి

రేగోడ్(మెదక్): మండలంలోని టి.లింగంపల్లి నుంచి సిందోల్ వరకు రూ.2కోట్లు 25 లక్షల నిధులతో కొనసాగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి శుక్రవారం పరిశీలించారు. రోడ్డు పనులను నాణ్యతతో పాటు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రెండవ లేయర్ పనులు జరుగుతున్నాయని, మరో నెల రోజుల్లో పనులు పూర్తి చేయిస్తామని డీఈ శ్రీనివాస్ తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఉత్తులూర్‌లో పంట వివరాలు సేకరిస్తున్న ఏఈఓ

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు సేకరిస్తున్నారు. అకాల వర్షాలకు వరిపంట, మొక్కజొన్న, జొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. శుక్రవారం పేటతో పాటు ఉత్తులూర్, రామోజీపల్లి తదితర గ్రామాల్లో ఏఈఓలు స్వాతి, మమత, భవాని పంట వివరాలను సేకరించారు.

నేటి నుంచి మల్లికార్జున స్వామి జాతర



మల్లికార్జునస్వామి మూలవిరాట్

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని గడిపెద్దాపూర్ మల్లికార్జునస్వామి జాతర ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. 6న మల్లికార్జున స్వామి ఆలయం చుట్టూ ఎండ్ల బండ్ల ప్రదీక్షణలు, 7న లంకాదాహనం, 8న స్వామి వారికి పాచి బండ్ల ప్రదక్షిణలతో ఉత్సవాలు ముగుస్తాయి.

కనుల పండువగా గరుడసేవ



గరుడసేవలో భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు గోపాలశర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా గరుడసేవ నిర్వహించారు. గణేశ్ ఉత్సవ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ సంజయ్‌రెడ్డి, సర్పంచ్ ఫణిశశాంక్‌శర్మ, లక్ష్మీకాంతరావు, శ్రీనివాస్, యాదగిరి, లింగం, వీరేష్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ పక్కా ఇళ్లు

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ పక్కా ఇళ్లు నిర్మించుకునేలా రూ.5లక్షలు అందిస్తామని దుబ్బాక నియోజక వర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో ఆత్మగౌరవ యాత్రను నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, వడ్ల నవీన్, స్టాలిన్, అన్నం అంజనేయులుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



శివ్వంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడొద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పోతారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ఫేజ్ 2 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ చంద్రంగౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, శివ్వంపేట్ ఎంపీపీ హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఇంచార్జీ సర్పంచ్ వీరేశ్, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, కార్యదర్శి రజిత, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, ఏఈఓ నరేందర్, పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): రైతుల కోసం అవసరం ఉన్న చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో శివ్వంపేట, చిన్నగొట్టిముక్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ శ్రీనివాస్ విశ్వేశ్వర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తూప్రాన్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని గుండ్రెడ్డిపల్లి, మల్కాపూర్, దాతర్‌పల్లి, యావపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రుక్మిణి, సర్పంచులు మన్నె మహాదేవి, శ్రీలత, నరసింహారెడ్డి, ఎంపీటీసీలు పంజాల వెంకటమ్మ, సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచ్ మన్నె కృష్ణ, గోవింద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డీసీఎంఎస్ వైస్ చైర్మన్, రంగంపేట పీఏసీఎస్ చైర్మన్ రమేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం రంగంపేట ప్రాథమిక వైఎస్ఆర్ సహకార సంఘం పరిధిలోని తుక్కాపూర్, కోనాపూర్, ఏటిగడ్డ మాందాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేశ్ కుమార్ మాట్లాడుతూ.. సంఘం పరిధిలోని ఏడు గ్రామాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు మాధవి, రమేశ్, విష్ణువర్ధన్ రెడ్డి, సంఘం వైస్ చైర్మన్ మల్లేశం, దొడ్ల ఆంజనేయులు, రాజు, శ్రీశైలం, గంగయ్య, జనార్దన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



కొల్చారం(నర్సాపూర్): కోనాపూర్‌లో..



చేగుంట(తూప్రాన్): మక్కరాజీపేటలో..



తూప్రాన్: మల్కాపూర్‌లో..

అభివృద్ధి పనుల పరిశీలన



అధికారులతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): ఉమ్మడి చేగుంట మండలంలోని పోతాన్‌శెట్టిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి ప్రధాన రహదారి వరకు మట్టి రోడ్డు ఉన్నందున బీటీగా మార్చేందుకు తూప్రాన్ ఆర్డీఓ శ్యాంప్రకాశ్‌తో కలిసి రోడ్డును పరిశీలించారు. త్వరగా బీటీ రోడ్డు నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. అనంతరం పోతాన్‌పల్లిలో పోచమ్మ, పెద్దమ్మ దేవాలయాలను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్ నెల్లూర్, ఆర్‌ఐ ధన్‌సింగ్, సర్వేయర్ నర్సింలు బీజేపీ నాయకులు వేణుగోపాల్, నాగేందర్, నరేందర్‌రెడ్డి, కోటేశ్, గోపి, స్వామి తదితరులు ఉన్నారు.

పింఛన్ మంజూరు చేయండి

అధికారులను వేడుకున్న గ్రామస్తులు



పింఛన్ ఇప్పించాలని వేడుకుంటున్న వృద్ధులు

కొడిపల్లి(నర్సాపూర్): ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న, ఏళ్లు గడుస్తున్నా.. పింఛన్ రాలేదని దయచేసి పింఛన్ మంజూరు చేయాలని గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు. మంగళవారం మండలంలోని భుజిరంపేటలో కంటి వెలుగు వైద్యశిబిరానికి ఎంపీపీ, ఎంపీడీఓ ఇతర నాయకులు వచ్చారు. దీంతో గ్రామానికి చెందిన తలారి లచ్చమ్మ, చింతల లచ్చవ్వ, మన్నె ఇట్టయ్య తదితరులు పింఛన్ ఇప్పించాలని కోరారు. తలారి లచమ్మ భర్త మృతి చెంది మూడేళ్లు కాగా, చింతల లచ్చవ్వ భర్త చనిపోయి రెండేళ్లు అవుతుందని డెత్ సర్టిఫికెట్‌తో వి త ంతు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఇంత వ ర కు మంజూరు కాలేదన్నారు. మన్నె ఇట్టయ్య 65 ఏ ళ్లు ఉండగా వృద్ధాప్య పింఛన్ రాలేదన్నారు. అ ధికారులు స్పందించి, పింఛన్ మంజూరు చేయాలని కోరారు. కాగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మన్నె ఇట్టయ్య ఆధార్‌కార్డులు వయసు తక్కువగా ఉండటంతో పింఛన్ రాలేదన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠ



హోమం చేస్తున్న భక్తులు



కొడిపల్లి(నర్సాపూర్): గ్రామస్తులు, నిర్వాహకులతో సునీతారెడ్డి

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కొడిపల్లి బతుకమ్మతండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో జగదాంబ, సేవాలాల మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠను శుక్రవారం ముంగి పూజారి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం చేశారు. ఈ ప్రతిష్ఠ ఉత్సవాల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు ఎల్లం, రామానుజం తండా నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని శెట్టిపల్లికలాన్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవతామూర్తుల విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్ఠించారు. వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు వేర్వేరుగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, ముదిరాజ్ సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

కలశాభిషేకం.. ఆధ్యాత్మిక పరిమళం



కలశపూజ నిర్వహిస్తున్న అర్చకులు

వర్గల్(గజ్వేల్): బ్రహ్మోత్సవ శోభతో వర్గల్ వేణుగోపాలుని కోవెల అలరారుతున్నది. ఉత్సవాల్లో మూడోరోజు శుక్రవారం ఉదయం అష్టోత్తర శత కలశాభిషేకం నేత్రపర్వం చేసింది. ఆలయ మండపంలో అర్చకులు 108 కలశాలు స్థాపన చేసి కలశ పూజ నిర్వహించారు. ఏకపీఠంపై కొలువైన రుక్మిణి, సత్యభామ సమేత మూల విరాట్‌లకు భక్తజన సామూహిక సహస్ర ధారాభిషేకం చేశారు. శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణం కోసం విద్యాధరి ఆలయ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వేణుగోపాలస్వామి ఆలయ నిర్వాహకులకు అందజేశారు. మరోవైపు రాత్రి 10 గంటలకు ప్రారంభమయ్యే వేణుగోపాలుని కల్యాణోత్సవ వేడుకల ఏర్పాట్లలో ఆలయ వర్గాలు నిమగ్నమయ్యారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్ష చేస్తున్న నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షలు శుక్రవారం నాటికి 40వ రోజుకు చేరుకున్నాయి. అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలో ముదిరాజ్ సంఘం సభ్యులు కూర్చున్నారు. డివిజన్ మంజూరు చేసే వరకు విరమించమని, ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. దీక్షలకు కుల సంఘాలతో పాటు యువజన సంఘాలు, పలు పార్టీల నాయకులు, వ్యాపార వర్గాల వారు తమ మద్దతు ప్రకటించారు.

కాళ్లకల్ నూతన మజీద్ కమిటీ ఎన్నిక



మజీద్ కమిటీ సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామ మజీద్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ (సదర్) అధ్యక్షుడిగా ఎండీ ముస్తాఫా, నాయిబ్ సదర్‌గా ఆసిఫ్, కార్యదర్శిగా ఇర్ఫాన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మజీద్ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అజీమోద్దీన్, మక్బూల్, ఆజాం, ముజ్జు, గులాం, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పవర్ మెంబర్‌గా ఎల్లవ్వ

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి గ్రామ పంచాయతీ చెక్‌పవర్ మెంబర్‌గా బక్కన ఎల్లవ్వను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ నాగులు ఇటీవల మృతి చెందారు. దీంతో గ్రామ సర్పంచ్ లక్ష్మి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి చెక్‌పవర్ మెంబర్‌గా ఎల్లవ్వను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు కుమార్, నసీర్, మహేశ్, సుశీల, కోఆప్షన్ మెంబర్ వారాల యాదగిరితో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

అన్ని కాలనీల్లో సీసీరోడ్లు నిర్మించాలి

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని అన్ని కాలనీల్లో సీసీరోడ్లను నిర్మించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో సీసీరోడ్ల పనులు కొన్ని కాలనీల్లో ఇంకా ప్రారంభం కాలేదని, దీంతో ఆయా వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పాలకులు, అధికారులు సమన్వయంతో మున్సిపాలిటీని ఒక యూనిట్‌గా తీసుకొని అన్ని కాలనీల్లో ఒకేసారి సీసీరోడ్ల నిర్మాణం పూర్తి చేసేలా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బొడ్మట్‌పల్లిలో బ్రహ్మోత్సవాలు

- ముస్తాబైన వీరభద్రాలయం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు



ముస్తాబైన వీరభద్రుడి ఆలయం

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలోని గుట్టపై వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రుడు ఉత్సవాలకు ముస్తాబు అయ్యాడు. గ్రామస్తులంతా కలిసి ప్రతీ ఏటా నవాహ్నిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

బ్రహ్మోత్సవాల వివరాలు

నేటి నుంచి 13 వరకు నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగనున్నాయి.
ఈనెల 6న గణపతి పూజ, భద్రకాళీ సమేత వీరభద్రుడకి అభిషేకం, రాత్రి అగ్ని గుండాలు,
7న భద్రకాళీ సమేత వీరభద్రుడికి అభిషేకాలు, ఎదుర్కొళ్లు, స్వామివారి కల్యాణోత్సవం, 8న ఉదయం గణపతిపూజ, అభిషేకం, దుర్గమ్మ, పోచమ్మలకు బోనాల ఊరేగింపు, 9న ఉదయం గణపతి పూజ, గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపు ఊరేగింపు, 10న కుస్తీ పోటీలు, 11న రథోత్సవం, 12న లంకాదహనం, 13న పాచిబండ్లు తిరుగుట, నిత్యం గ్రామదేవతలకు పూజలు చేస్తారు.

మొలకెత్తిన జొన్న



అల్లాదుర్గంలో నష్టపోయిన పంటను చూపిస్తున్న రైతు

అల్లాదుర్గం(మెదక్): అకాల వర్షాలతో రైతులు చాలా నష్టపోయారు. నాలుగైదు రోజులుగా ఉదయం, రాత్రి గాలి దుమారంతో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరి, జొన్న పంటలు వర్షం పాలైయింది. అల్లాదుర్గం మండలంలో నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అల్లాదుర్గం మండలంలో 1207 ఏకరాల్లో జొన్న, 5602 ఏకరాల్లో వరి, 30 ఏకరాల్లో మొక్క జొన్న పంట సాగు చేశారు. బహిరన్‌దిబ్బ, ముస్లాపూర్, రెడ్డిపల్లి, గడిపెద్దాపూర్, చిల్వెర, అల్లాదుర్గం, వెంకట్‌రావుపేట, చెవెళ్ల, రాంపూర్ గ్రామాల్లో జొన్న పంట వర్షానికి మొలకెత్తింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు. అల్లాదుర్గం మండలంలో మామిడి, జొన్న పంటలు వర్షానికి నాశనమయినట్లు వ్యవసాయాధికారి రాజేశ్ చెప్పారు.

రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం



శివ్వంపేట(నర్సాపూర్): వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శభాష్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, సర్పంచ్ పార్వతీసత్యం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు పెంపొందించాలి

శివ్వంపేట(నర్సాపూర్): సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్ బోర్డు చైర్మన్ ఉమ్మగారి దేవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల కోశాధికారి, సంఘ సేవకుడు బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాలకు చెందిన 850 పేద కుటుంబాల పెళ్లిలకు పుస్తే మెట్టెలు అందివ్వడం గొప్ప విషయమన్నారు. ఈ మేరకు సామాజిక కార్యాక్రమాల సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పండరిగౌడ్, జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ, జిల్లా బీసీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుమన్నయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, నాగేశ్వర్‌రావు, రాజశేఖర్‌గౌడ్, జగన్‌రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్మే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన ఏఐజీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్మే ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సర్పంచ్ వీరేశ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉప సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు రేణుకుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాయక స్వామి రథోత్సవం



రంగనాయక స్వామి రథోత్సవంలో భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట శ్రీ భూనీలా సమేత రంగనాయకస్వామి వారి ఉత్సవాలు మంగళవారం రథోత్సవంతో ముగిశాయి. రథోత్సవ వేడుకలు సందర్భంగా తెల్లవారుజామున స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. రథంపై వస్తున్న స్వామివారికి భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. అనంతరం దేవాలయానికి చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఉంచి లాలి పాటలు పాడుతూ పవళింపు సేవను నిర్వహించారు.

ఘనంగా బండ్ల ఊరేగింపు



బండ్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మర్కూక్(గజ్వేల్): వరదరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వర్దరాజ్‌పూర్ గ్రామంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం చందన గోష్ఠి, పండిత సన్మానం, కంచి గరుడసేవ, అనంతరం హనుమాన్ ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్క గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి పూజలు చేశారు. అదేవిధంగా ఎడ్లబండ్లను పూజించి ఆలయం చుట్టూ ఊరేగించారు. సర్పంచ్ ప్రవీణ్, ముదిరాజ్ సంఘం జగదేవ్‌పూర్ మండలాధ్యక్షుడు రాజు స్వామివారికి పూజలు చేశారు.

నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు

వర్గల్(గజ్వేల్): వర్గల్ జెడ్పీటీసీ బాలుయాదవ్ తన తల్లి మామిండ్ల నర్సమ్మ స్మారకార్థం గుంటిపల్లి గ్రామంలో రూ.లక్షన్నర విలువైన నీటిశుద్ధి ప్లాంటను ఏర్పాటు చేయించారు. ఈ కేంద్రాన్ని శుక్రవారం ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ బాలుయాదవ్, సర్పంచ్ హన్మంతుతో కలిసి ప్రారంభించారు. అనేక వ్యాధులకు కలుషిత తాగునీరు కారణమని, సురక్షిత తాగునీరు అందించే యూనిట్‌ను ఉదారంగా బాలుయాదవ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.